ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 11.10.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్, లావో పీపుల్స్ డెమొక్రటిక్ రిపబ్లిక్ దేశాల మధ్య ఈరోజు 6 అవగాహన పత్రాలపై సంతకాలు జరిగాయి.

2. బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలతో సహా చెల్లింపుల సేవలు అందించే అన్ని సంస్థలు తమ డిజిటల్ పేమెంట్ పద్ధతి దివ్యాంగులకు మరింత తేలికగా పని చేసేలా సవరించాలని రిజర్వు బ్యాంకు కోరింది.

3. టాటా గ్రూప్ దాతృత్వ విభాగం అయిన టాటా ట్రస్ట్ చైర్ పర్సన్‌గా నోయెల్ టాటా ఈరోజు ఏకగ్రీవంగా నియమితులయ్యారు.

4. తెలంగాణ రాష్ట్రంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలల నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ప్రారంభించింది.

**EVE. PM EAST ASIA SUMMIT**:

భారత్, లావో పీపుల్స్ డెమొక్రటిక్ రిపబ్లిక్ దేశాల మధ్య ఈరోజు 6 అవగాహన పత్రాలపై సంతకాలు జరిగాయి . రక్షణ సహకారం , దృశ్య, శ్రవణ మాధ్యమాలు , వారసత్వ పరిరక్షణ రంగంలో ఈ ఒప్పందాలు, ఆహార పోషక భద్రత పెంచేందుకు ఒక మిలియన్ అమెరికా డాలర్ల ఆర్థిక సహాయం ఇవ్వాలని భారత్ నిర్ణయించింది . భారత యునైటెడ్ నేషన్స్ అభివృద్ధి భాగస్వామ్యం కింద ఈ సహాయాన్ని అందిస్తారు. వియంటియేన్ లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ

లావో ప్రధానమంత్రి సిఫాన్ డన్ మధ్య ఈ ఒప్పందాలపై సంతకాలు చేశారు. లావుస్ పర్యటనలో రెండవ రోజున ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఆ దేశ అధ్యక్షుడి ని కూడా కలుసుకొని ఆసియాన్ శిఖరాగ్ర సదస్సును , తూర్పు ఆసియా శిఖరాగ్ర సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు . సంబంధాలపై వారు చర్చలు జరిపారు. ఆ దేశ ప్రధానమంత్రితో నరేంద్రమోదీ జరిపిన ద్వైపాక్షిక చర్చల్లో సామర్థ్యాల పెంపు, విపత్తు నిర్వహణ, పునర్వినియోగ ఇంధనం, వారసత్వ పరిరక్షణ, పునరుద్ధరణ ఆర్థిక సంబంధాలు, రక్షణ సహకారం , ప్రజాసంబంధాల రంగంలో ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించాలని నిర్ణయించారు. ఈ సమావేశాలు అనంతరం నరేంద్ర మో దీ స్వదేశానికి తిరిగి బయలుదేరారు. అంతకుముందు 19వ తూర్పు ఆసియా సదస్సులో ప్రధానమంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో తూర్పు వ్యవహారాల కార్యదర్శి జయదీప్ మజుందర్ విలేకరులతో మాట్లాడుతూ ... 21వ ఆసియాన్ భారత్ సదస్సుకి, 19వ తూర్పు ఆసియా సదస్సుకి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరయ్యారని, యాక్ట్ ఈస్ట్ విధానం పదవ సంవత్సరం సందర్భంగా ఈ సమావేశాలు ప్రముఖంగా జరిగాయని వివరించారు.

NSD

## RBI – PSPs:

బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలతో సహా చెల్లింపుల సేవలు అందించే అన్ని సంస్థలు తమ డిజిటల్ పేమెంట్ పద్ధతి దివ్యాంగులకు మరింత తేలికగా పని చేసేలా సవరించాలని రిజర్వు బ్యాంకు కోరింది. ఈ సమీక్ష ఆధారంగా pos యంత్రాలతో సహా అన్ని చెల్లింపు ఉపకరణాల్లో అవసరమైన మార్పులు చేయాలనీ RBI ఒక ప్రకటనలో తెలియచేసింది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ ఏడాది ఫిబ్రవరి 2వ తేదీన బ్యాంకింగ్ రంగానికి జారీ చేసిన ప్రమాణాలు, మార్గదర్శక సూత్రాలన్నింటిని PSP లు పాటించాలని రిజర్వు బ్యాంకు పేర్కొంది. అయితే ఎటువంటి మార్పులు చేసినా, తన చెల్లింపు వ్యవస్థలో భద్రతకు ముప్పు లేకుండా చూడాలని, భద్రతా విషయంలో రాజీ లేదని కూడా రిజర్వు బ్యాంకు పేర్కొంది.

NSD

**KISHAN REDDY:**

హైదరాబాద్ మూసి సుందరీకరణ ప్రాజెక్టు హైడ్రా దూకుడు అంశంపై కేంద్ర బొగ్గు గనుల మంత్రి జి కిషన్ రెడ్డి వివరించారు. భారతీయ జనతా పార్టీ పేదల ప్రజలకు మద్దతు ఇస్తుందని ఈ సందర్భంగా చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆందోళనను దృష్టిలో ఉంచుకుని మూసి సుందరీ కరణ ప్రాజెక్టు రీ డిజైన్ చేయాలని ఆయన సూచించారు హైదరాబాదులో ఆయన ఈరోజు విలేకరులతో మాట్లాడుతూ బాధితులతో చర్చలు జరిపి వారి ఆమోదం తీసుకున్నకే ప్రాజెక్టు విషయంలో ముందుకు పోవాలని చెప్పారు . నిర్మాణాలకు ప్రభుత్వం ఒకసారి అనుమతి ఇచ్చిన తరువాత అవే నిర్మాణాలను కూల్చి వేయాలని ప్రభుత్వం నిర్ణయించడం సముచితం కాదని ఆయన అన్నారు . డ్రైనేజ్ వ్యవస్థను ఆధునీకీకరించిన తర్వాత మూసి నది ప్రాజెక్టు సుందరీకరణ గురించి ఆలోచించాలని కిషన్ రెడ్డి ప్రభుత్వానికి సూచించారు.

## MAHA- TATA TRUST CHAIRPERSON

టాటా గ్రూప్ దాతృత్వ విభాగం అయిన టాటా ట్రస్ట్ చైర్ పర్సన్‌గా నోయెల్ టాటా ఈరోజు ఏకగ్రీవంగా నియమితులయ్యారు. బుధవారం నాడు రతన్ టాటా మరణం తర్వాత జరిగిన బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రతన్ టాటా సవతి సోదరుడు నోయెల్ టాటా, టాటా స్టీల్ , వోల్టాస్‌తో సహా పలు లిస్టెడ్ కంపెనీల బోర్డులలో పనిచేస్తున్నారు. నోయల్ టాటాను చైర్‌పర్సన్‌గా నియమించాలనే నిర్ణయం 'మువింగ్ ఆన్ ' అంటే ముందుకు సాగాలి అన్న రతన్ టాటా తత్వాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకున్నది.

NSD

## REV INDIA - LEBANON

లెబనాన్‌లో పరిస్థితిపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. పరిస్థితిని కొత్త ఢిల్లీ నిశితంగా పర్యవేక్షిస్తూనే ఉందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. శాంతి రేఖ వెంబడి క్షీణిస్తున్న భద్రతా పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేసింది . ఐక్యరాజ్య సమితి ప్రాంగణాల

పరిరక్షణను, UN శాంతి పరిరక్షకుల భద్రతను అందరూ తప్పనిసరిగా గౌరవించాలని పేర్కొంది. నిన్న ఐక్యరాజ్య సమితి స్థావరం లోని వాచ్ టవర్‌పై ఇజ్రాయెలీ శతఘ్నులు కాల్పులు జరపడంతో ఇద్దరు ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షకులు గాయపడ్డారు. ప్రాంతీయ సంఘర్షణలో పెరుగుతున్న సంక్లిష్టతలను ప్రస్ఫుటం చేస్తూ , ఈ ఉల్లంఘనకు సంబంధించి సమితి హెచ్చరిక జారీ చేసింది. కాగా, ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో ఉన్న నూర్ షామ్స్ శరణార్థి శిబిరంలో పాలస్తీనా ఉగ్రవాద సంస్థకు చెందిన ఇస్లామిక్ జిహాద్ టాప్ కమాండర్ మొహమ్మద్ అబ్దుల్లాను చంపినట్లు ఇజ్రాయెల్ సైన్యం ఈ రోజు ప్రకటించింది. ఇజ్రాయెల్ రక్షణ దళం ఈ ప్రాంతంలో దాడులను నిర్వహించడానికి . ఇటీవలి ఇజ్రాయెల్ పై అనేక దాడులు జరగడానికి అబ్దుల్లాను బాధ్యుడని ఆ దేశం పేర్కొంది.

NSD

**EVE NIELIT- MOU**

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ , మహారాష్ట్ర ప్రభుత్వం మధ్య ఈరోజు న్యూఢిల్లీలో అవగాహన ఒప్పందం కుదిరింది. మహారాష్ట్రలోని ప్రభుత్వ పాలిటెక్నిక్, ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలల్లో సామర్థ్య శిక్షణ, పరిశోధనాభివృద్ధి కేంద్రాల కోసం కృత్రిమేధా , రోబోటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ , ఇండస్ట్రీ 4.0, 3డి ప్రింటింగ్ , అలైడ్ టెక్నాలజీస్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను నెలకొల్పడం కోసం ఈ అవగాహన పత్రం కుదిరింది. ఉమ్మడి ప్రాజెక్ట్ ప్రతిపాదనల ద్వారా ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, ఇతర ప్రభుత్వ సంస్థల నుండి నిధులను కోరడం కూడా దీని లక్ష్యం. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ , మహారాష్ట్ర ఉన్నత , సాంకేతిక విద్యా శాఖ మంత్రి చంద్రకాంత్ పాటిల్ సమక్షంలో దీనిపై సంతకాలు జరిగాయి.

NSD

**<u>CM-SCHOOL:</u>**

తెలంగాణ రాష్ట్రంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలల నిర్మాణాన్ని రాష్ట్ర

ప్రభుత్వం ఈరోజు ప్రారంభించింది . ప్రస్తుతం రాష్ట్రంలో ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనారిటీ జనరల్ గురుకులాలు ఉండగా ప్రభుత్వం ఓకే చోట వాటిని సమీకృతం చేయాలని నిర్ణయించింది . మొదటి విడత లో భాగంగా 28 నియోజకవర్గాల్లో ఈరోజు ఈ అత్యాధునిక గురుకులాలకు ముఖ్యమంత్రి, మంత్రులు శంకుస్థాపనలు చేశారు . రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం లోని కొందుర్గ్ లో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రేవంత రెడ్డి మాట్లాడుతూ... పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు . రాష్ట్రంలో విద్యాశాఖను ప్రక్షాళన చేస్తామని మరింత బలోపేతం చేసేందుకు కొత్త నియామకాలు జరుపుతున్నామని ఆయన తెలియజేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని ఆయన తెలియజేశారు. కొత్తగా నిర్మించనున్న యంగ్ ఇండియా గురుకుల పాఠశాలలను 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తారు . ఈ పాఠశాల ల్లో ప్రత్యేకంగా క్రీడా మైదానాలు , తదితర అత్యాధునిక సదుపాయాలుంటా యి. రాష్ట్ర వ్యాప్తంగా 5 వేల కోట్ల రూపాయల ఖర్చుతో ఈ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయనున్నారు.

DESK

## INDIAN NAVY - SWAVLAMBAN

భారత నావికాదళం 3వ ఎడిషన్ నావల్ ఇన్నోవేషన్ అండ్ ఇండిజినైజేషన్ సెమినార్ స్వావలంభన్ - 2024 ఈ నెల 28, 29 తేదీల్లో న్యూఢిల్లీలో జరగనుంది. ఈ మేరకు రక్షణ మంత్రిత్వ శాఖ తెలియజేసింది. ఈ సెమినార్ ఆవిష్కరణ , స్వదేశీ ప్రయత్నాలకు కొత్త , గణనీయమైన ప్రోత్సాహాన్ని అందించగలదని భావిస్తున్నారు.

NSD

## EVE. PM EAST ASIA SUMMIT

India and Lao PDR today signed six MoUs and agreements in the fields including defence cooperation, customs, audio-visual, and preservation of heritage. India has also decided to provide one million US

dollar financial assistance to a project to improve nutrition security in Laos with food fortification through the India-UN Development Partnership Fund. The MoUs were exchanged in the presence of Prime Minister Narendra Modi and his Lao PDR counterpart Sonexay Siphandone in Vientiane, Lao PDR.

On the second day of his visit to Laos, Prime Minister Narendra Modi met President of Lao PDR Thongloun Sisoulith in Vientiane today. The Prime Minister congratulated President Sisoulith for successfully hosting the ASEAN Summit and the East Asia Summit. During the meeting, the two leaders discussed bilateral ties and reaffirmed their commitment to further strengthen the close partnership. President Sisoulith thanked Mr. Modi for India's humanitarian assistance to Lao PDR in the wake of floods caused by Typhoon Yagi.

Prime Minister Narendra Modi also held bilateral talks with Prime Minister of Lao PDR Sonexay Siphandone in Vientiane. The two leaders discussed various areas of bilateral cooperation such as development partnership, capacity building, disaster management, renewable energy, heritage restoration, economic ties, defence collaboration, and people-to-people ties. Lao PDR Prime Minister Siphandone thanked Mr. Modi for India's flood relief assistance provided to Lao PDR in the aftermath of Typhoon Yagi.

**After the meetings, the Prime Minister left for India.**

Earlier, speaking at the 19th East Asia Summit in Vientiane, Lao PDR, Prime Minister Narendra Modi has stressed that a free, open, inclusive, prosperous and rules-based Indo-Pacific is vital for the peace and progress of the entire region. He said, peace, security and stability of the South China Sea is in the interest of the entire Indo-Pacific region.

Highlighting concern over the on-going conflict in different regions of the world, Mr Modi said, development should be the approach not expansionism. He said, the on-going conflicts in different regions are negatively impacting the countries of the Global South. He said that everyone wants peace and stability to be restored in Eurasia and the West Asia region. He reiterated that this is not an age of war and solutions to problems cannot come from the battlefield.

The Prime Minister emphasized that it is necessary to respect

sovereignty, territorial integrity and international laws. He said, emphasis must be laid on humanitarian approach, dialogue and diplomacy. He said, India will continue to make every possible contribution in this direction.

Terming terrorism a serious challenge to global peace and security, the Prime Minister stressed that humanity will have to work together to deal with the challenges posed by the terrorism. He said, cooperation will also have to be strengthened in the areas of cyber, maritime and space. He said, it is necessary to ensure freedom of navigation and air space.

During his address, the Prime Minister also expressed his deepest condolences to the people affected by Typhoon Yagi. He said, India has provided humanitarian assistance by Operation Sadbhav.

Our correspondent reports that Prime Minister Narendra Modi was the first leader to be invited to address the East Asia Summit after the host and incoming chair. The East Asia Summit, a premier leaders-led forum that contributes to building an environment of strategic trust in the region, provides an opportunity for leaders of Participating Countries, including India, to exchange views on issues of regional importance. The East Asia Summit encompasses the 10 ASEAN countries and eight partners, Australia, China, India, Japan, South Korea, New Zealand, Russia and the United States. Timor-Leste will also be a partner as an observer.

Briefing media, Secretary (East) in Ministry of External Affairs Joydeep Mazumdar said, the Prime Minister attended the 21st ASEAN-India Summit and the 19th East Asia Summit and these were especially significant this year because it marked the 10th year of the Prime Minister's Act East Policy. He said, Prime Minister Narendra Modi emphasised that Myanmar should be engaged and should not be isolated. He said, Mr. Modi also stressed that it is important to restore democracy in Myanmar and all countries should work together to achieve this.

**<><><>Bhupendra/Dipendra/1629**

**REV INDIA - LEBANON**

India has expressed concern over the situation in Lebanon. In a statement, the External Affairs Ministry said, New Delhi is continuing to monitor the situation closely and is concerned at the deteriorating security

situation along the Blue Line. The Ministry added that inviolability of UN premises must be respected by all, and appropriate measures taken to ensure the safety of UN peace keepers, and the sanctity of their mandate.

Two UN peace keepers were injured when an Israeli tank fired on a watchtower at a UN base yesterday. The UN has issued a warning regarding this violation, highlighting the increasing complications in the regional conflict. Meanwhile, Israel's military announced today that it killed Mohammad Abdullah, the top commander of the Palestinian militant group Islamic Jihad in the Nur Shams refugee camp, located in the occupied West Bank. The IDF held Abdullah responsible for organizing attacks in the area and being involved in numerous attacks in recent months.

**EVE NIELIT- MOU**

A Memorandum of understanding (MoU) was today signed between National Institute of Electronics and Information Technology (NIELIT) and Government of Maharashtra in New Delhi. The MoU aims to establish center of Excellence in Artificial Intelligence, Robotics, Internet of Things, Industry 4.0, 3D Printing and Allied Technologies for capacity training and Research & Development centers at Government polytechnic and Government Engineering Colleges in Maharashtra. It also aims to seek funding from Ministry of Electronics and Information Technology and other Government organisations through joint project proposals.

It was signed in the presence of Union Electronics and IT Minister Ashwini Vaishnaw and Minister of Higher and Technical Education of Maharashtra, Chandrakant Patil. Speaking on the occasion, the Minister said that this collaboration between NIELIT and the Government of Maharashtra will ensure that students receive practical education, tailored to the current needs of the industry. He also added that this effort, beginning in Maharashtra, will be extended to other states, focusing particularly on Polytechnic institutions, ITIs, and the newly established university in the state.

<><><>SUMIT/DIWAKER/1730HRS

**MAHA- TATA TRUST CHAIRPERSON**

Noel Tata has been unanimously appointed Chairperson of Tata Trust, the philanthropic arm of the Tata Group, today. This decision was made during a board meeting following the passing of Ratan Tata on Wednesday at

the age of 86. Noel Tata, Ratan Tata's half-brother, serves on the boards of several listed companies, including Tata Steel and Voltas. The decision to appoint Noel Tata as chairperson was made with Ratan Tata's philosophy of 'moving on' in mind.

**<><><>ANKITA APTE/MUMBAI/MAIL/1532 HRS**

**INDIAN NAVY - SWAVLAMBAN**

The 3rd edition of the Indian Navy's Naval Innovation and Indigenisation Seminar, Swavlamban - 2024 will be held in New Delhi on the 28th and 29th of this month. Defence Ministry said, the seminar is expected to provide new and substantial impetus to the innovation and indigenisation endeavour. The event will showcase products of niche technologies such as air and surface surveillance, autonomous systems in surface, aerial and underwater domains, AI and quantum technologies.

The Ministry said, over the last two editions of Swavlamban, the Indian Navy has received more than two thousand proposals from the Indian industry that have been converted into 155 challenges to facilitate development of prototypes. This initiative has enabled collaboration with more than 200 MSMEs and Startups under the Innovations for Defence Excellence (iDEX) Scheme.

<><>DIPENDRA/1656

**INDIAN NAVY – SWAVLAMBAN**: The 3rd edition of the Indian Navy's Naval Innovation and Indigenisation Seminar, Swavlamban - 2024 will be held in New Delhi on the 28th and 29th of this month. Defence Ministry said, the seminar is expected to provide new and substantial impetus to the innovation and indigenisation endeavour. The event will showcase products of niche technologies such as air and surface surveillance, autonomous systems in surface, aerial and underwater domains, AI and quantum technologies. The Ministry said, over the last two editions of Swavlamban, the Indian Navy has received more than two thousand proposals from the Indian industry that have been converted into 155 challenges to facilitate development of prototypes. This initiative has enabled collaboration with more than 200 MSMEs and Startups under the Innovations for Defence Excellence (iDEX) Scheme.